క్లుప్తంగా

15లోపు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలి

ఎంవిఐ శేషు రెడ్డి



మాచర్ల: ప్రైవేటు, ఎయిడెడ్ సంస్థలు సంబంధించి స్కూల్ బస్సులకు సంబంధిత యాజమాన్యం వారు బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలని, లేకపోతే స్కూల్ బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని మాచర్ల మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ శేషురెడ్డి అన్నారు. సోమవారం సాగర్ రోడ్డులోని ఎంవిఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్కూల్ బస్సులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఫిట్‌నెస్ ఉన్న బస్సులను కార్యాలయానికి తనిఖీ చేయించుకోవాలన్నారు. ఈ నెల 15వ తేదీలోపు అన్ని స్కూల్ బస్సులను ఫిట్‌నెస్ చూసుకోవాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులు తిప్పితే తప్పనిసరిగా బస్సులను సీజ్ చేస్తామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఫిట్‌నెస్ పొందేందుకు చర్యలు తీసుకోవాలని స్కూల్ నిర్వాహకులను శేషు రెడ్డి కోరారు.

కారు ఆటో ఢీకొని పలువురికి గాయాలు

మాచర్ల రూరల్: కారు ఆటో ఢీకొని నలుగురు గాయపడిన సంఘటన మండలంలోని రాయవరం, పోలేపల్లి గ్రామాల మధ్య సోమవారం జరిగింది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం మాచర్ల నుంచి నర్సరావుపేట వెళ్తున్నకారు ముటుకూరు నుంచి మాచర్ల వస్తున్న ఆటో ఢీ కొంది. దారా మణి, అభిలాష్, దారా పెద దుర్గారావులు గాయపడ్డారు. వీరిని నర్సరావుపేటను చికిత్స నిమిత్తం తరలించారు. రూరల్ ఎస్ఐ కె రాజశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైతులు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలి

శావల్యాపురం: ఖరీఫ్ సాగుకు రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామినేని రామారావు సోమవారం కోరారు. స్థానిక రైతుభరోసా కేంద్రంలో మాట్లాడుతూ విత్తనాలు సంచులు సరైనా సీలుతో ధ్రువీకరణ పత్రంతో ఉన్న వాటినే మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.

అనారోగ్యంతో వీఓఏ మృతి

బొల్లాపల్లి: వెలుగు పథకంలో వీఓఏ ఎ.సుబ్బలక్ష్మి(40) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. వెల్లటూరు గ్రామంలో దీప గ్రామైక్య సంఘం వీఓఏగా 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. మృతికి ఏపీఎం పి.వి. రంగారెడ్డి సంతాపం తెలిపారు.

వైభవంగా పోలేరమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట

బొల్లాపల్లి: మండలంలోని హనుమాపురంలో పోలేరమ్మ దేవత, పోతురాజు స్వామి, శిఖర కలశ విగ్రహ ప్రతిష్టా మహోత్సవాన్ని సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. మల్లికార్జున స్వామి వేదపండితుల మంత్రోచ్ఛరణతో విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలేరమ్మ దేవత చల్లని దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు బి.సోమ్లానాయక్, ఎం.బాలానాయక్, బి.శ్రీనునాయక్ పాల్గొన్నారు.

10న పిచికలపాలెంలో ప్రతిష్ట

శావల్యాపురం: మండలంలోని పిచికలపాలెంలో నూతన దేవాలయాలు ప్రతిష్ట ఈనెల 10వ తేదీ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా పూజ కార్యక్రమాలు ఎనిమిదో తేదీ నుంచి ప్రారంభం అవుతాయన్నారు.

టెన్త్‌లో సత్తాచాటిన విద్యార్థులకు నగదు అందజేత

చిలకలూరిపేటటౌన్: విద్యతోనే భావి భవిష్యత్ బంగారుమయం అవుతుందని శ్రీ విద్య మిత్రమండలి అధ్యక్షురాలు మర్రి లలిత చెప్పారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ విద్య మిత్రమండలి తరుపున నగదు పురస్కారాలు పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో సోమవారం అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు 16 మందికి ఒక్కొక్కరికి రూ. 5వేలు, నియోజకవర్గ స్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని షణ్ముఖ అమ్మాజీకి రూ. 10వేలు, రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన మర్రి జాహ్నవికి రూ. 10 వేలు మొత్తం రూ.లక్ష అందజేశారు. అనంతరం మర్రి జాహ్నవిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు మర్రి లలిత మాట్లాడుతూ సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా పేదవిద్యార్థులకు చేయూత అందిస్తుందని, విద్యార్థులు ఆర్థిక సమస్యల వైపు దృష్టి సారించకుండా చదువుమీద శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బొప్పూడి నాగలక్ష్మి, కోశాధికారి ఎం. కృష్ణకుమారి, సభ్యులు ఉష, శేషమ్మ, లక్ష్మీ, పూర్ణకుమారి, విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

అడవులు ఉంటేనే మానవుల మనుగడ

అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బీవీఎల్ నాయుడు

పిడుగురాళ్ల: అడవులు ఉంటేనే మానవుల మనుగడ ముందుకు సాగుతుందని అటవీశాఖ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బీవీఎల్ నాయడు తెలిపారు. పట్టణంలోని చెరువు కట్ట వాకింగ్ ట్రాక్ వద్ద సోమవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లైఫ్(లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాల్‌మెంట్) కార్యక్రమం ముగింపు ఉత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బీవీఎల్ నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ రీసైక్లింగ్, ఇందన పొదుపు, విద్యుత్ ఆదా, వ్యర్థపదార్థాల నిర్వహణ వంటి అంశ్యాలపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబ్దిన్, మార్కెట్ యార్డు చైర్మన్ కొమెర వెంకటేశ్వర్లులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. చెట్లు ఎన్ని ఎక్కువ నాటి పెంచితే అంత ఆరోగ్యకరంగా మానవుల జీవన శైలీ బాగుంటుందని తెలిపారు. పత్రి ఒక్కరు తప్పని సరిగా చెట్లు నాటాలని సూచించారు. అనంతరం ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి షేక్ జానీ భాష, శానటరీ ఇస్పెక్టర్ రమాదేవి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, అటవీశా అధికారులు డిఆర్ఓ రమణయ్య, సచివాలయ, పర్యావరణ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

వెల్దుర్తి: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీఓ డి ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణంతో పాటు ప్రాణవాయువు పెరుగుతుందన్నారు. కాలుష్యం నివారణ అవుతుందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. మొక్కలు నాటడం వల్ల వర్షాలు సకాలంలో కురుస్తాయన్నారు. వర్షాలు పడడం వల్ల భూ గర్భజలాలు పెరిగి మొక్కలు ఏపుగా పెరుగుతాయన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు.

పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్య సంరక్షణ

కారెంపూడి: పర్యావరణానికి చేటు జరిగితే అది మానవాళి ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని అందుకు మనం పర్యావరణహితంగా జీవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కారెంపూడి తహసీల్దార్ జి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులు ప్రజలు పర్యావరణహితంగా జీవిద్దామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ మొక్కలతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందనే అసలు విషయాన్ని మరచిపోతున్నామన్నారు. వృక్షజాతులు అంతరించిపోతే పర్యావరణం దెబ్బతింటుందని మానవాళి జీవించడానికి అవసరమైన స్వచ్ఛమైన వాతావరణం ప్రాణ వాయువు దొరకని పరిస్థితి దాపురిస్తుందన్నారు. అదే మానవాళి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. పరిసరాల్లో ఉండే చెట్ల నుంచి ప్రాణవాయువు స్వచ్ఛమైన వాతావరణం సాధ్యపడుతుందన్నారు. అందరం కూడా పర్యావరణహితంగా జీవించాల్సిన అవసరం ఉందన్నారు. ముందుగా పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వినియోగాన్ని మానివేయాలని తర్వాత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ మొక్కలను పెంచాలని తహసీల్దార్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డీటీ కీర్తిసుధాస్రవంతి, అటవీశాఖ బీట్ అధికారి లక్ష్మణ్ నాయక్, సర్వేయర్ సులేమాన్‌ఖాన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా జీవిద్దాం

కారెంపూడి: పర్యావరణ పరిరక్షణకు మన జీవితంలో సాధ్యమయ్యే అన్ని మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారం జీఎం పి సైదిరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కర్మాగారం పరిసరాల్లో కార్మికులు ఉద్యోగులతో కలిసి మొక్కలు నాటారు. ముందుగా పర్యావరణహితంగా జీవించడానికి కృషిచేద్దామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జీఎం సైదిరెడ్డి మాట్లాడుతూ మన రోజువారీ జీవితంలో



మాట్లాడుతున్న అటవీ శాఖాధికారులు, ప్రజా ప్రతినిధులు

పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని అలాగే భూతాపాన్ని పెంచి పర్యావరణానికి హాని చేసే ఏ విధమైన పనులు కార్యక్రమాలు చేయకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు. అందుకు అనుగుణంగా కార్మికులు ఉద్యోగుల కుటుంబాలు నడుచుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో సలహాదారు వి రాజేంద్రప్రసాద్, డీజీఎం డబ్లూ రవికుమార్, ఏజీఎం పి బాలమురళీ కృష్ణ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యత

సత్రశాల(రెంటచింతల): ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైన ఉందని నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణ అన్నారు. సోమవారం ప్రపంచపర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యుత్ ప్రాజెక్టు ఆవరణలో అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు, సిబ్బందితో కలిసి ఆయన మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వాతావరణ సమతూల్యత మొక్కలపై ఆదారపడిందని ఇప్పటికే చెట్లను నరకడం వల్ల అనంత జీవకోటి అనేక సమస్యలను ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ మన భవిష్యత్‌తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేందుకు మొక్కలు నాటి పెంచే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని సంరక్షించడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కూడ ప్రతిష్టాత్మకంగా మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రాజెక్టు ప్రధాన ద్వారం వద్ద అధికారులు, కాంట్రాక్ట్ కార్మికులు, సిబ్బందితో కలిసి మొక్కలను నాటి సంరక్షించుకుందాం..పర్యవర ణాన్ని కాపాడుతుందాం అంటూ ఎస్ఈ వెంకటరమణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈఈ కొడాలి శ్రీకాంత్, డీఈ నాగరాజు, డీఈఈ గిరి బాబు, ఏఈ సుజాత, ఏఓ లతాదేవి, ఏఈఈ జయపాల్ పోర్‌మెన్ యండపల్లి సుబ్బారావు, కాంట్రాక్ట్ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ

మాచర్ల: ప్రజలు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై పర్యావరణం పరిరక్షించుకోవడంలో ముందు భాగంలో ఉండాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి శారదా అన్నారు. సోమవారం పట్టణంలోని ఫారెస్టు కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా జరిగిన అవగాహన సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రజలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. పర్యావరణ చట్టాల గురించి తెలుసుకుని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత పౌరుల పై ఉందన్నారు. ఈ సందర్భంగా ఫారెస్టు అధికారి మహబూబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన సమావేశంలో సీనియర్ న్యాయవాదులు గట్ల సత్యనారాయణరెడ్డి, రమావత్ రామునాయక్, సభ్యులు మెట్టు గోవిందరెడ్డి, పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి శారదా



ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు



మొక్కను నాటుతున్న నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణ



అధికారులు, కాంట్రాక్ట్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఈ వెంకటరమణ



మొక్క నాటుతున్న జీఎం సైదిరెడ్డి

ఆటలతో ప్రాంతాల మధ్య స్నేహభావం ఏర్పడుతుంది

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ఆటలే కుల, మతాలకు, ప్రాంతాలకు సామరాస్యం తీసుకొస్తోందని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ విభాగంలో వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆటలతో ప్రతి ఒక్కరు ఐక్యతగా ఉంటారని తెలిపారు. పట్టణంలో ఎస్సీ సోదరులు కలిసి ఇటువంటి ఆటలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఆటలతోనే ప్రతి ఒక్కరికి కుల, మతాలు, ప్రాంతాల విభేదాలు లేకుండా ఆటగాళ్లు ఆటలు ఆడతారని, అలాగే మన సమాజంలో కూడా ప్రతి ఒక్కరు కుల, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా స్నేహ భావంతో ఉండాలని తెలిపారు. రేపు వచ్చే కాలంలో మన రాష్ట్రాన్ని, మన ప్రాంతాన్ని అందరి కలిసి గెలిపించుకుందామన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అత్యున్నత స్థానం కల్పించడం జరిగిదన్నారు. రాష్ట్ర ముఖ్యంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి అభివృద్ధికోసం ఎంతో చేశారు అన్నారు. మన గురజాల నియోజకవర్గంలో ఎస్సీలకు పేద్ద పీట వేశామన్నారు. పిడుగురాళ్ల మున్సిపల్ వైస్ చైర్మన్‌గా కొమ్ము ముక్కంటికి అవకాశం ఇచ్చామన్నారు. నేడు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్ద పీట వేసి వారికి పదవులు కల్పించింది జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వలోనే జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఎండీ గఫార్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటీ, పట్టణ యూత్ కన్వీనర్ మందా సూదీర్, మున్సిపల్ కౌన్సిలర్లు పసుపులేటి ఆనందబాబు, వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు చింతా వెంకటరామారావు, చల్లా పిచ్చిరెడ్డి వైఎస్సార్ సీపీ నాయకులు అల్లు పిచ్చిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కత్తెరపు రాంగోపాల్‌రెడ్డి, శెట్టుపల్లి పూర్ణ, ఎస్సీ నాయకులు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

ప్రకృతిని కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది

మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

పిడుగురాళ్ల: ప్రకృతిని మనం కాపాడితే అదే ప్రకృతి మనల్ని కాపాడుతుందని మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుడదని తెలిపారు. ప్రతి మహిళ తమ ఇంట్లోనే హోమ్ కంపోస్టు తయారు చేసుకునేల ఉండాలని సూచించారు. మహిళలందరు పర్యావరణాన్ని రక్షించేందుకు నడుం బిగించి పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు. అనంతరం పొదుపు గ్రూపు సభ్యులతో కాలుష్యనివారణ, పర్యావరణ నివారణ చేపట్టాలని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, మున్సిపల్ కౌన్సిలర్లు, శానటరీ ఇస్పెక్టర్ రమాదేవి, సచివాలయ సెక్రయిటరీలు, వార్డు వలంటీర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

వైభవంగా ఆలయ ధ్వజ స్తంభాల ప్రతిష్ట

వెల్దుర్తి: మండలంలోని మిట్టమీదిపల్లె గ్రామంలో రూ. 30 లక్షలతో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ ధ్వజస్తంభాల ప్రతిష్ట సోమవారం ఉదయం 7.30గం''లకు వేద పండితులు శ్రీ మరుమాముల లక్ష్మీనారాయణ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య వేద ఘోష, అభిషేకాలు, పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. స్వామి వారికి భక్తులు వేలాది మంది మొక్కుబడులు, నైవేధ్యాలు చెల్లించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూడు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజ స్తంభాల వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అలుగుమల్లి సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి రామాంజిరెడ్డి, చపారపు లచ్చిరెడ్డి, లింగాల రాఘవాచారి, అంబటి అంకిరెడ్డి, అనంతరావమ్మ, లింగారెడ్డి, కొండలు, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చింతా ఆదినారాయణ, కేసిరెడ్డి పిచ్చిరెడ్డి, వెంకటరెడ్డి, గుంటక చిన చెన్నారెడ్డి, తోట ఆంజనేయులు, అయ్యన్న, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మిట్టమీదిపల్లె ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న పీవీఆర్

అంగన్‌వాడీలో గర్భిణులకు సీమంతాలు

పిడుగురాళ్ల: పట్టణంలోని లెలీన్ నగర్‌లోని అంగన్‌వాడీ కార్యాలయంలో సోమవారం గర్భిణులకు సీమంతాలు చేశారు. పట్టణంలోని 32, 33 వార్డు పరిధిలోని గర్భిణులకు 32వ వార్డు కౌన్సిలర్ షేక్ జానీ, 33వ వార్డు కౌన్సిలర్ ఉప్పు వెంకటేశ్వర్లులు హాజరై గర్భిణులకు శ్రీమంతం నిర్వహించారు. ప్రభుత్వం గర్భిణులకు కావాల్సిన పౌష్టికాహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు కన్వీనర్ షేక్ జానీ. 33వ వార్డు కన్వీనర్ కందుకూరి శేషయ్య, అంగన్‌వాడీ సిబ్బంది ప్రసన్న, శ్రీదేవి, వైఎస్సార్ సీపీ నాయకులు నందూరి రవిబాబు, వేముల బాబురావు, ఎస్‌కే వలి, షేక్ జానీ భాష పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కార్యాలయంలో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న సిబ్బంది

ఇది రైతు ప్రభుత్వం

వెల్దుర్తి: ఏరువాక సందర్భంగా ఖరీఫ్‌కి పొలాల్లో విత్తనాలు చల్లేందుకు రైతులు సిద్ధమైనట్లు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి అవసరమైన ఎరువులు, పనిముట్లు, ఇతర సామాగ్రి అందజేసేందుకు, సలహాలు, సూచనలు అందించేందుకు వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంచేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గత నాలుగేళ్ళుగా రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయ్యారు. ప్రతి ఒక్క రైతు ఆర్‌బీకెలను ఉపయోగించుకుని పొలాల్లోని పంటల్లో అధిక దిగుబడులు సాధిస్తున్నారన్నారు. మాచర్లలో 23 ట్రాక్టర్లు రూ. 3కోట్ల విలువైనవి అందజేశారన్నారు. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.



ఏరువాకకు సాగుతున్న రైతులు

గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి కృషి

మిట్టగుడిపాడు(రెంటచింతల): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామంలోని అర్హులైన ప్రజలకు అందజేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మిట్టగుడిపాడు ఇన్‌చార్జి సర్పంచ్ గొట్టం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మిట్టగుడిపాడు గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్‌గా గ్రామ సచివాలయంలో కార్యదర్శి దానయ్య సమక్షంలో గొట్టం వెంకటేశ్వరరెడ్డి ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలను చేపట్టారు. కార్యక్రమలో రెంటచింతల సొసైటీ డైరెక్టర్ ఓర్సు కాశయ్య, పార్టీ నాయకులు గొట్టం భాస్కర్‌రెడ్డి, దొర్నాల బంగారురెడ్డి, వట్టి వెంకటేశ్వరరెడ్డి, మాచవరపు మరియదాసు, పంచాయితీ సిబ్బంది గోపి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రతిష్టామహోత్సవాలు



ప్రతిష్టామహోత్సవాలకు సిద్ధంగా ఉన్న దేవాలయం



ప్రతిష్టించడానికి సిద్దంగా ఉన్న గంగమ్మ తల్లి



సిద్దంగా ఉన్న పోతురాజు స్వామి

గురజాల (దాచేపల్లి) : దాచేపల్లి మండలంలోని సారంగపల్లి ఆగ్రహారం గ్రామంలో నూతనంగా వేంచేసియున్న గంగమ్మ పోతురాజు దేవతామూర్తుల విగ్రహాలు ప్రతిష్టామహోత్సవాలు నేటి నుంచి వైభవంగా నిర్వహించనున్నారు. 30 లక్షల వ్యయంతో నూతన ఆలయాన్ని నిర్మాణం చేపట్టారు. జూన్ 6వ తేదీ నుంచి మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. 6వ తేదీ మొదటి రోజు గ్రామ ప్రదక్షణ, గణపతి పూజ, పుణ్యావచనం, పంచాగవ్యప్రాసన రుత్వ్ కరుణ, దీక్షాధారణ, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, గణపతి హోమం, లక్ష్మిహోమం మంత్రం, మంత్రపుష్పం, 7వ తేదీ రెండవ రోజు సుప్రభాత సేవ, గణపతిపూజ, పుణ్యవచనం, వేదమంత్రాలతో హోమాలు, యంత్రపూజ, జలాదివాసం, దాన్యాధివాసం, పుష్పాదివాసం, గంగమ్మ తల్లి, పోతురాజు స్వాముల ఊరేగింపు, 8వ తేదీ మూడవ రోజు సుప్రభాతం, గర్తన్యాసం, బీజంన్యాసం, నవధాన్యాల పంచలోహాలు, నవరత్నాలతో పూజ, విగ్రహప్రతిష్ట, నేత్రోన్మంనం కుంభం పోయిట, గోదర్శణం, పూర్ణహుతి, ఆశీర్వచనం ఆనంతరం స్వామివార్లు భక్తులకు దర్శనభాగ్యం కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఏర్పాట్లు పూర్తి..

నేటి నుంచి జరుగు ప్రతిష్టామహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని దేవాలయ అర్చకుడు జానపాటి సీతారామశర్మ తెలిపారు.దేవాలయంకు వచ్చు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామస్తులు, భక్తుల సహకారంతో దేవాలయం నిర్మాణం చేయడం జరిగింది.

11న ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

రొంపిచర్ల: మండలంలో ఏపీ మోడల్ స్కూల్ అండ్ కళాశాలలో ఈ నెల 11న 6వ తరగతి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ బి.రవినాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు సంబంధించి హాల్ టికెట్లు విడుదల చేశామన్నారు. 6వతరగతి ప్రవేశ పరీక్ష రాసే విద్యార్థులకు హాల్ టికెట్లను ఈ రోజు నుండి a pmr.a pc-f-r-r.i n వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచామన్నారు. అదే విధంగా 10 తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఇంగ్లిష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులలో ప్రవేశం కోసం ఈ నెల 7లోగా ౖ ఐఖుట౹ౖ ఐఛిజటట.జీ ౹ అనే వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే బీసీ, ఇడబ్ల్యూఎస్, ఓసీ వర్గాలకు చెందిన విద్యార్థులు 200 రూపాయలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు రూ.150 దరఖాస్తు రుసుంగా చెల్లించాలని అన్నారు. పదో తరగతి విద్యార్థులు మెరిట్ మార్కులు, రిజర్వేషన్ రూల్స్ ప్రకారం విద్యార్థుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఆఫ్‌లైన్ లో సీటు ఇవ్వడం కుదరదని అన్నారు. మిగిలిన వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

కౌలు రైతులు దరఖాస్తు చేసుకోవాలి

నాదెండ్ల: అర్హులైన కౌలు రైతులు గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్ఐ షేక్ రమీజా కోరారు. మండలంలోని ఎండుగుంపాలెంలో కౌలు రైతుల గుర్తింపు కార్డుల మంజూరు కోసం గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అర్హులైన రైతులు వీఆర్వోలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అయితే దరఖాస్తు చేసుకున్న కౌలు రైతులు యజమాని భూ హక్కు పత్రాలతో పాటూ ఆమోద పత్రం, ఆధార్ కార్డు తదితర వివరాలు అందించాలన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

మాచవరం: మహిళా సాధికారతకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని డీఆర్‌డీఏ పీడీ బి.బాలునాయక్ అన్నారు. మండలంలోని నాగేశ్వరపురం తండాలో గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే ప్రభుత్వం నుంచి వడ్డీ రాయతీ పొందవచ్చన్నారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం ఆసరా, చేయూత, అమ్మఒడి వంటి పథకాలను అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్తులు ఆయన్ని దుశ్శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు, సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న పీడీ బాలునాయక్